TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 177 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ గురువారం.22.01.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## నాగోబాను దర్శించుకున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

## : గిరిజన సంస్కృతిని కాపాడుకోవడమే ప్రభుత్వ లక్ష్యం







అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి: ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ గ్రామంలో వెలసిన మెస్రం వంశీయుల ఆరాధ్య దైవం నాగోబాను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క బుధవారం సాయంత్రం దర్శించుకున్నారు. వారితో పాటు రాష్ట్ర మంత్రి అట్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే బొజ్జు పటేల్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఉప ముఖ్యమంత్రికి మెస్రం వంశీయులు, ఆలయ పూజారులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ గర్భాలయంలో నాగోబాకు అభిషేకాలు నిర్వహించి, పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, నాగోబా జాతర గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు నిలువుటద్దమని, ఈ పురాతన సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన పేర్కొన్నారు. కేస్లాపూర్ నాగోబా ఆలయ అభివృద్ధికి, జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం అవసరమైన నిధులను ప్రభుత్వం మంజూరు చేస్తుందని హామీ ఇచ్చారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, విద్య, వైద్య రంగాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, గిరిజన బిడ్డల అభివృద్ధికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. జాతర సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, పారిశుధ్యం, రవాణా సౌకర్యాలను పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్‌ను ఈ సందర్భంగా ఆదేశించారు. అలాగే, శాంతిభద్రతల పరిరక్షణలో ఎస్పీ అఖిల్ మహాఇజన్ ఆధ్వర్యంలో పోలీసు యంత్రాంగం చేస్తున్న కృషిని అభినందించారు. అనంతరం ఉ ప ముఖ్యమంత్రి ని, మంత్రి, ప్రజాప్రతినిధులు, అధికారులను మెస్రం వంశీయులు శాలువాలతో సన్మానించి, నాగోబ చిత్రపటాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు, మెస్రం వంశీయులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గిరిజనుల అభివృద్ధికి ఇందిరా సౌర గిరి జల వికాసం

### పాదయాత్రలో మీరు చెప్పిన ప్రతి విషయాన్ని నమోదు చేసుకున్నాను దశలవారీగా పరిష్కరిస్తున్నాను

### పేదల సొంతింటి కల నెరవేరుస్తాం

### ఆదివాసీ బిడ్డలకు నాణ్యమైన విద్యే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : గిరిజనుల ఎదుగుదలకు ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం తీసుకువచ్చినట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. బుధవారం ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ట్రైకార్ ఛైర్మన్ బెల్లయ్య నాయక్ తేజవత్?లతో కలిసి ఉట్నూర్ మండలంలోని కుమ్మరి తండా, దంతన్?పల్లి, పులిమడుగు ప్రాంతాల్లో ఉప ముఖ్యమంత్రి విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూములకు కరెంటు లేకపోయినా సోలార్ ద్వారా సాగులోకి తెచ్చేందుకు ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం తీసుకొచ్చినట్టు తెలిపారు. గిరిజనులపై రూపాయి భారం పడకుండా సోలార్ ద్వారా పనిచేసే వ్యవసాయ పంప్ సెట్లు, డ్రిప్పు, పామ్ ఆయిల్, అవకాడో మొక్కలు సైతం ఉచితంగా పంపిణీ చేస్తామని ఎందుకుగానో రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల కోసం 12,500 కోట్లు ఖర్చు చేస్తున్న తెలిపారు. నల్లమల అడవి ప్రాంతంలోని అచ్చంపేట డివిజన్లో ఇప్పటికే ఈ పథకాన్ని మనలోకి తీసుకొచ్చినట్టు తెలిపారు. ఆదిలాబాద్ గిరిజన ప్రాంతాల్లోనూ ఈ పథకాన్ని అమల్లోకి తెచ్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్, ఐటిడిఏ పిఓ లను ఆదేశించినట్లు తెలిపారు. 2023 నడి వేసవిలో పాదయాత్రను ఆదిలాబాద్ జిల్లా నుంచి ప్రారంభించాను ఆ సందర్భంగా ప్రతిరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు నేను కలిసిన వారి పేర్లు చెప్పిన సమస్యలు అన్ని డైరీలో రాసుకున్నానని బడ్జెట్ సమయంలో ఆ అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు తెలిపారు. చికమాన్ ప్రాజెక్టు, పులిమడుగు ప్రాజెక్టు, త్రివేణి సంగమం కావాలని అడిగారు బడ్జెట్లో వాటికి నిధులు కేటాయించినట్లు తెలిపారు. పాదయాత్ర సమయంలో కుమ్మరిగూడెం ప్రజలు కలిసి అడవి నుంచి తవణం మట్టి తీసుకుపోనివ్వడం లేదని విన్నవించారు ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకు వచ్చాను వారు పరిష్కరించారు మీకు కావాల్సిన మట్టిని అడవి నుంచి తెచ్చుకోవచ్చని తెలిపారు పేదల సొంతింటి కలను సాకారం చేయడం, ఆదివాసీలకు సమగ్రాభివృద్ధి కల్పించడంతో పాటు వారి పిల్లలకు నాణ్యమైన, అంతర్జాతీయ ప్రమాణాల విద్య అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, ప్రజల అవసరాలను కేంద్రంగా చేసుకొని ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు.

రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్

ఉట్నూర్ మండలం కుమ్మరి తాండలో 25 ఎకరాల విస్తీర్ణంలో రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్?కు ఉ ప ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. గిరిజన బిడ్డలు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యనభ్యసించి, దేశ భవిష్యత్తును నిర్మించే ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష అని పేర్కొన్నారు. ఖానాపూర్ నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి రూ.13 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న 33/11 కేవీ విద్యుత్ సబ్?స్టేషన్లకు ఉప ముఖ్యమంత్రి భూమి పూజ నిర్వహించారు. వీటి ద్వారా రైతులకు, గృహాలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఉప ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కీలక సంక్షేమ పథకాలపై సమగ్రంగా వివరించారు. ప్రజల సంక్షేమశీ కోసం నేరుగా నగదు బదిలీ ద్వారా ఇప్పటివరకు రూ.1,21,874 కోట్లను ప్రజల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. మహిళా సాధికారత లక్ష్యంగా ఏటా మహిళా సంఘాలకు రూ.20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని చెప్పారు. వ్యవసాయ రంగంలో రూ.12,500 కోట్లతో 'ఇందిరా సౌర గిరి వికాసం' పథకం అమలు చేస్తున్నామని, వరికి క్వింటాల్?కు రూ.500 బోనస్?తో పాటు రైతు రుణమాఫీ అమలు చేస్తున్నామని తెలిపారు. 96 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ ద్వారా ఆహార భద్రత కల్పిస్తున్నామని చెప్పారు. అలాగే గిరిజన మహిళలకు ఆర్?ఓఎఫ్?ఆర్ (=ాఖీ=) భూ హక్కు పట్టాలను ఉప ముఖ్యమంత్రి అందజేశారు. చిక్మాన్, పులిమడుగు త్రివేణి సంగమం ప్రాజెక్టులను త్వరలో ప్రారంభిస్తామని వెల్లడించారు. అనంతరం గిరిజన దివ్యాంగ విద్యార్థులకు ల్యాప్?టాప్?లు పంపిణీ చేసి, గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ క్యాలెండర్?తో పాటు 'జ్ఞాన ధార' మ్యాగజిన్?ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, సీఎండీ వరుణ్ రెడ్డి, ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మర్మాట్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, బోథ్ ఎమ్మెల్యే అనిల్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల నెరవేరుస్తాం

### ఆదివాసీ బిడ్డలకు నాణ్యమైన విద్యే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం



వేదికపై నుంచి మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క



సమావేశానికి హాజరైన ప్రజలు



మాట్లాడుతున్న మంత్రి లక్ష్మణ్

అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి పేదల సొంతింటి కలను సాకారం చేయడం, ఆదివాసీలకు సమగ్రాభివృద్ధి కల్పించడంతో పాటు వారి పిల్లలకు నాణ్యమైన, అంతర్జాతీయ ప్రమాణాల విద్య అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, ప్రజల అవసరాలను కేంద్రంగా చేసుకొని ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. బుధవారం ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ట్రైకార్ ఛైర్మన్ బెల్లయ్య నాయక్ తేజవత్?లతో కలిసి ఉట్నూర్ మండలంలోని కుమ్మరి తండా, దంతన్?పల్లి, పులిమడుగు ప్రాంతాల్లో ఉప ముఖ్యమంత్రి విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.

రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్

ఉట్నూర్ మండలం కుమ్మరి తాండలో 25 ఎకరాల విస్తీర్ణంలో రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్?కు ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. గిరిజన బిడ్డలు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యనభ్యసించి, దేశ భవిష్యత్తును నిర్మించే ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష అని పేర్కొన్నారు. ఖానాపూర్ నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి రూ.13 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న 33/11 కేవీ విద్యుత్ సబ్?స్టేషన్లకు ఉప ముఖ్యమంత్రి భూమి పూజ నిర్వహించారు. వీటి ద్వారా రైతులకు, గృహాలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఉప ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కీలక సంక్షేమ పథకాలపై సమగ్రంగా వివరించారు. ప్రజల సంక్షేమశీ కోసం నేరుగా నగదు బదిలీ ద్వారా ఇప్పటివరకు రూ.1,21,874 కోట్లను ప్రజల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. మహిళా సాధికారత లక్ష్యంగా ఏటా మహిళా సంఘాలకు రూ.20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని చెప్పారు. వ్యవసాయ రంగంలో రూ.12,500 కోట్లతో 'ఇందిరా సౌర గిరి వికాసం' పథకం అమలు చేస్తున్నామని, వరికి క్వింటాల్?కు రూ.500 బోనస్?తో పాటు రైతు రుణమాఫీ అమలు చేస్తున్నామని తెలిపారు. 96 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ ద్వారా ఆహార భద్రత కల్పిస్తున్నామని చెప్పారు. అలాగే గిరిజన మహిళలకు ఆర్ఓఎఫ్ఆర్ (ROFR) భూ హక్కు పట్టాలను ఉప ముఖ్యమంత్రి అందజేశారు. చిక్మాన్, పులిమడుగు త్రివేణి సంగమం ప్రాజెక్టులను త్వరలో ప్రారంభిస్తామని వెల్లడించారు. అనంతరం గిరిజన దివ్యాంగ విద్యార్థులకు ల్యాప్?టాప్?లు పంపిణీ చేసి, గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ క్యాలెండర్?తో పాటు 'జ్ఞాన ధార' మ్యాగజిన్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, సీఎండీ వరుణ్ రెడ్డి, ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మర్మాట్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, బోథ్ ఎమ్మెల్యే అనిల్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## నాగోబా ఆలయాన్ని దర్శించుకున్న మంత్రి సీతక్క



మీడియాతో మాట్లాడుతున్న మంత్రి సీతక్క పక్కన బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : తెలంగాణ లో అతిపెద్ద గిరిజన జాతర కేస్లాపూర్ నాగోబా జాతర కు వేలాదిగా భక్త జనం తరలివస్తున్నారు. కాగా గత రాత్రి రాష్ట్ర మంత్రి సీతక్క , జిల్లా కలెక్టర్ రాజర్షి షా , ఎస్పీ అఖిల్ మహాజన్ ఐటీడిఏ పీఏ, ఉన్నతధికారులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్ , ఆసిఫాబాద్ డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి దర్శించుకుని నాగోబా దేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివాసీల సంప్రదాయం ప్రకారం డోలు వాయిద్యాల నడుమ ఘన స్వాగతం పలికి నాగోబా ప్రసాదాన్ని అందజేసి అతిధులను సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పలువురు పాల్గొన్నారు

# దంతన్‌పల్లిలో వైభవంగా గృహప్రవేశ మహోత్సవం

## నూతన గృహాన్ని ప్రారంభించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

## అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం





అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ ఉట్నూర్ మండల పరిధిలోని దంతన్‌పల్లి గ్రామంలో బుధవారం పండుగ వాతావరణం నెలకొంది. గ్రామానికి చెందిన లింగంపెల్లి తారమ్మ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ గృహానికి నిర్వహించిన గృహప్రవేశ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై, నూతన గృహాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గృహ యజమాని తారమ్మను పట్టు చీర అందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి నిరుపేదకు సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున కేటాయించామని తెలిపారు. ప్రత్యేకంగా ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొంటూ, ఇప్పటివరకు జిల్లాకు రూ.150 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేస్తూ, పనుల పురోగతిని బట్టి వారం వారం లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఒక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ దశలవారీగా ఇళ్లు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు గ్రామానికి చేరుకున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు, మంత్రి లక్ష్మణ్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్?కు గ్రామస్తులు డప్పు వాయిద్యాలు, పూలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



మీడియాతో మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క

గృహ యజమాని తారమ్మతో పాటు వారి కుటుంబ సభ్యులకు మంత్రులు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి కి అంబేద్కర్ చిత్రపటాన్ని అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మట్, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# సర్వేంద్రియానాం నయనం ప్రధానం

మంచి కంటి చూపు, ప్రమాదాల నివారణకు దోహదపడుతుంది
రోడ్డుపై బాధ్యతగా వెళ్లండి - క్షేమంగా ఇంటికి తిరిగి రండి
300 మంది ఆటో, టాక్సీ, లారీ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు.
నిష్ణాతులైన రిమ్స్ వైద్యులచే కంటి పరీక్షల నిర్వహణ.
డ్రైవర్లకు కంటి అద్దాలను ఉచితంగా అందజేస్తానని హామీ.
"అరైవ్ అలైవ్" లో భాగంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ తో ప్రమాదాలను అరికట్టవచ్చు.
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ .





సమావేశంలో మాట్లాడుతున్న ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఈరోజు ఉదయం స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఆటో టాక్సీ లారీ డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డిఫెన్సివ్ డ్రైవింగ్ తో రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ వాహన నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల లో ప్రాణనష్టాన్ని తగ్గించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆటో యజమాని "అభయ మై టాక్సీ ఇస్ సేఫ్" అనే కార్యక్రమంలో పాలు పంచుకోవాలని, దీని ద్వారా లక్ష రూపాయల ప్రమాద బీమా కల్పిస్తుందని తెలిపారు. ముఖ్యంగా ఆటోలలో టాక్సీలలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా, నిషేధిత పదార్థాలను, వస్తువులను, వాటిని రవాణా చేయకుండా ఉండాలని తెలిపారు. ఎలాంటి అనుమానాస్పద సమాచారం ఉన్న వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం చేరవేయాలని తెలిపారు. ఈ ఉచిత కంటి పరీక్ష నందు ఆదిలాబాద్ పట్టణానికి చెందిన 300 మంది ఆటో, టాక్సీ, లారీ డ్రైవర్లు పాల్గొన్నట్లు తెలిపారు. వీరందరికీ ఆదిలాబాద్ రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నందు నిష్ణాతులైన వైద్యులు డాక్టర్ సుమన్ మరియు ప్రశాంతి చే వైద్య పరీక్షలను నిర్వహించినట్లు, జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా పరీక్షలను పరిశీలించి, నిరుపేద డ్రైవర్లకు ఉచితంగా కంటి అద్దాలను ఇవ్వనున్నట్లు హామీ ఇచ్చారు. మూడు నెలలకు ఒకసారి కంటి పరీక్షలను చేస్తూ ఉండాలని, ఖాళీ కడుపుతో వాహనాలను నడపవద్దని సూచించారు.



హాజరైన ప్రజలు

ప్రతిరోజు వ్యాయామం చేస్తున్నప్పుడు ఆరోగ్యం సక్రమంగా ఉంటుందని తెలిపారు. డ్రైవర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని డ్రంక్ డ్రైవ్ చేసిన వాహనాలను సీజ్ చేయబడతాయని తెలియజేశారు. అదేవిధంగా పరిమితికి మించి ప్రయాణికులతో నడుపుతున్న వాహనాలపై, ఆటోల పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయన్నారు. ఆటోలు, వాహనాల ద్వారా నేరాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, బి ప్రణయ్ కుమార్, రిమ్స్ వైద్యులు ప్రశాంతి, సుమన్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, పోలీసు డాక్టర్ శాంతరాజ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భైంసాలో బుధవారం-- ప్రజల ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

## ప్రతీ ఫిర్యాదు పై తక్షణ స్పందన

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం

అమృత్ తెలంగాణ భైంసా న్యూస్ నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్, బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భైంసా సబ్?డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 7 మంది ఆర్జిదారుల ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు. ఫిర్యాదు దారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

కుటుంబ వివాదాల పరిష్కారంలో 'షీ టీం' పాత్ర:

ఈ కార్యక్రమంలో వచ్చిన కొన్ని కుటుంబ సమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ ద్వారా కుటుంబాలు తిరిగి కలుసుకోవడం జరిగింది. ప్రజలు "నిర్మల్ వరకు రావడం కష్టంగా ఉండగా, భైంసాలోనే కౌన్సిలింగ్ కల్పించడం పై ఎస్పీ గారు చూపిన ఆలోచనను బాధితులు సంతృప్తిని వ్యక్తం చేశారు.

పెండింగ్ ఫిర్యాదులపై సమీక్ష:




ఈ సందర్భంగా గతంలో గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార స్థితి, ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని పెండింగ్ లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలన్నారు.

# మూడవ రోజు ధూమ్ ధామ్ గా సాగిన నిర్మల్ ఉత్సవాలు

## పాల్గొన్న అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్.



పాల్గొన్న ప్రజలు



నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి బుధవారం నిర్మల్ ఉత్సవాలు ధూమ్ ధామ్ గా సాగాయి. ఉదయం నుంచి పట్టణవాసులు, గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చి స్టాల్స్ ను సందర్శించారు. రుచికరమైన ఆహార పదార్థాలు ఆస్వాదించారు. చిన్నారుల కోసం ఏర్పాటుచేసిన ఆట విడుపు ప్రదేశంలో పిల్లలంతా కేరింతలు కొడుతూ, ఉత్సాహంగా గడిపారు. చిన్న పెద్ద తేడా లేకుండా నిర్మల్ ఉత్సవాల ఆనందాన్ని అనుభూతి చెందారు. సాయంత్రం నుంచి రాత్రి వరకు కొనసాగిన వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మూడో రోజు వేడుకల్లో బుధవారం రాత్రి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలను ఆయన తిలకించారు. మూడవ రోజు నిర్మల్ ఉత్సవాల కార్యక్రమంలో



ఆర్డీవో రత్నకళ్యాణి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 'నిర్మల్ పోలీస్ టైగర్స్ ట్రోఫీ' క్రికెట్ విజేతలుగా ఏఆర్ హెడ్ క్వార్టర్స్ జట్టు

## కుటుంబ సభ్యుల సమక్షంలో ఉత్సాహంగా ముగిసిన రెండు రోజుల పోలీస్ క్రికెట్ టోర్నమెంట్

## పని ఒత్తిడిని తగ్గించి, ఉత్సాహం పెంచే లక్ష్యంతో పోలీస్ సిబ్బందికి క్రీడా పోటీలు

## జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్








అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : పోలీస్ సిబ్బందిలో పని ఒత్తిడిని తగ్గించి, శారీరక--మానసిక ఉత్సాహాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహించిన "నిర్మల్ పోలీస్ టైగర్స్ ట్రోఫీ" క్రికెట్ టోర్నమెంట్, పోలీసు అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల సమక్షంలో రెండు రోజుల పాటు ఆహ్లాదకరంగా సాగింది జిల్లా పోలీస్ కార్యాలయం సమీపంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌ను జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ అట్టహాసంగా ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌లో నిర్మల్ సబ్ డివిజన్, భైంసా సబ్ డివిజన్ మరియు ఏఆర్ హెడ్ క్వార్టర్స్ జట్లు పాల్గొని హోరాహోరీగా పోటీ పడ్డాయి. ఫైనల్ మ్యాచ్‌లో భైంసా సబ్ డివిజన్ మరియు ఏఆర్ హెడ్ క్వార్టర్స్ జట్ల మధ్య జరిగిన ఉత్కంఠభరితమైన పోరులో ఏఆర్ హెడ్ క్వార్టర్స్ జట్టు విజయం సాధించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. విజేతలైన ఏఆర్ హెడ్ క్వార్టర్స్ జట్టుకు జిల్లా ఎస్పీ గారు 'నిర్మల్ పోలీస్ టైగర్స్ ట్రోఫీ'ని ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు భైంసా ఏఎస్పీ రాజేష్ మీనా ఐపీఎస్, నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్ ఐపీఎస్, ఇన్స్పెక్టర్లు ప్రవీణ్ కుమార్, కృష్ణ, ఆర్ ఐ లు రామ్ నిరంజన్ రావ్, రామకృష్ణ, ఎస ఐ లు, ఆర్ ఎస ఐ లు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వైభవంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు

జగిత్యాల అమృత్ తెలంగాణ జనవరి 21 : పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో బుధవారం ఉదయం వైభవంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ భక్త మార్కండేయ జయంతి సందర్భంగా స్వామి వారికి పంచామృతాభిషేకాలు ప్రత్యేక పూజలను నిర్వహించి పలు పుష్పాలతో స్వామివారిని చక్కగా అలంకరించి మంగళహారతులను,సమర్పించారు. ఈ పూజాక్రతులను ఆలయ అర్చకులు మేడిపల్లి శ్రీనివాస్ శర్మ నిర్వహించారు. విచ్చేసిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బోగ గంగాధర్, ప్రధాన కార్యదర్శి గాదాసు




రాజేందర్, బోగ రాజు, మానపురి మహేష్, కొక్కుల ప్రభాకర్, మంచాల జమున, మ్యాన శబరి, సాంబారి కళావతి, వేముల శంకర్, కస్తూరి నరేష్, కొప్పు సందీప్, కార్యవర్గం సభ్యులు భక్తులు ప్రముఖులు పాల్గొన్నారు

# నూతనంగా ఎన్నికయిన సర్పంచులకు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి సీతక్క







**జగిత్యాల జిల్లా** అమృత్ తెలంగాణ: ఇటీవలే జరిగిన స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులందరికీ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పాల్గొని మాట్లాడుతూ గ్రామానికి ప్రథమ పౌరుడు సర్పంచ్ సర్పంచ్ గారు చేసే ప్రతి పని గ్రామ ప్రజలు అభినందించేలా,గ్రామాన్ని అభివృద్ధి చేసేలా ఉండాలని గ్రామాభివృద్ధి జరగాలంటే ముఖ్యంగా ముందు ఉండ వలసినవాడు సర్పంచ్ మాత్రమే అని మంత్రి సీతక్క అన్నారు ప్రతి గ్రామం అభివృద్ధి జరగాలంటే గ్రామంలోని నాయకులు గానీ ప్రజలు గానీ కలిసి పని చేస్తేనే గ్రామాభివృద్ధి జరుగుతుందని శిక్షణకు వచ్చిన సర్పంచులందరికీ మంత్రి సీతక్క గారు శుభాకాంక్షలు తెలిపార ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్ గారు జిల్లా అధికారులు నూతన సర్పంచులు నాయకులు పాల్గొన్నారు

# సురిగి శ్రీనివాస్ ను పరామర్శించిన ఏ ఏం సి చైర్మన్ కూన గోవర్ధన్.





మెట్ పల్లి అమృత్ తెలంగాణ జనవరి 21: మెట్ పల్లి పట్టణం కి చెందిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ సుర్గి శ్రీనివాస్ అమ్మ ఇటీవల కాలంలో మరణించగావారినీ వారినివాసంలో పరామర్శించిన మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్.వారితో పాటు మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బుదిన్ పాషా,అన్వర్ ఉన్నారు.

# అక్షర స్కూల్ లో స్కౌట్స్ అండ్ గైడ్స్ రెండవ బ్యాచ్ ప్రారంభోత్సవ వేడుకలు.







మెట్ పల్లి అమృత్ తెలంగాణ జనవరి 22: మెట్పల్లి పట్టణంలోని అక్షర హైస్కూల్లో భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ ద్వితీయ బ్యాచ్ ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి ఏఎంసి చైర్మన్ కూనా గోవర్ధన్ మండల విద్యాధికారి మేకల చంద్రశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు వారు మాట్లాడుతూవిద్యార్థులు క్రమశిక్షణ దేశభక్తి సంఘ సేవ మంచి అలవాట్లు నేర్చుకోవాలని ఇలాంటి ట్రైనింగు మూలాలు పెద్దలపట్ల గౌరవం ఉపాధ్యాయుల పట్ల గౌరవం నేర్పి పెంచుతుందని ఇటువంటి కార్యక్రమాల్లో ప్రతి ఒక్క విద్యార్థిని ట్రైనింగ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కొత్తూరి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ గుండు ప్రవీణ్,ఉపాధ్యాయ బృందం డిస్ట్రిక్ట్ స్కౌట్ కమిషనర్ వినోద్, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మంత్రులు







**జగిత్యాల జిల్లా** అమృత్ తెలంగాణ: అనంతరం, స్థానికంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంతో పోటీపడేలా తీర్చిదిద్దే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పబద్ధంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతుందని, రాష్ట్ర వనరులు సమానంగా ప్రజలందరికీ చేరాలన్నదే ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు , ని అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అలాగే స్థానిక శాసనసభ్యులు పాల్గొని సభను విజయవంతం చేశారు.

# దుప్పట్లు పంపిణీ.



మెట్ పల్లి అమృత్ తెలంగాణ జనవరి 21: వాసవి క్లబ్ గ్రేటర్ మెట్పల్లి ఆధ్వర్యంలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం రోజు పురస్కరించుకొని రాత్రి రోడ్లపై పడుకున్న యాచకులకు దుప్పట్లను మెట్పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు చేతుల మీదుగా అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎల్మి రవి,వాసవి క్లబ్ అధ్యక్షులు కొండూరి రాజేష్,వాసవి క్లబ్ జోన్ చైర్మన్ కోట కిరణ్ కుమార్, కార్యదర్శి గుండ శివకుమార్, కోశాధికారి కోటగిరి సంతోష్ బాసెట్టి మారుతి, లు పాల్గొన్నారు.

# బిటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి మరియు జిల్లా ఇంచార్జి మంత్రి, సీతక్క






**జగిత్యాల జిల్లా** అమృత్ తెలంగాణ:బాల్కొండ నియోజకవర్గంలోని సావెల్ గ్రామం నుండి తడ్ పాకల్ గ్రామం వరకు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ ద్వారా బిటి రోడ్డు మంజూరు చేయరా రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క, పాల్గొని శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్క గ్రామంలో రోడ్లు వేస్తామని ప్రతి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి సీతక్క అన్నారు నిజామాబాద్ జిల్లా ఇంచార్జిగా ఉన్నందుకు నేను ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి విషయంలో రాజీపడేది లేదని కచ్చితంగా రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపే విధంగా రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని మంత్రి సీతక్క అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ అంకిత్ ,స్టేట్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ మరియు కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ ,జిల్లా అధికారులు స్థానిక సర్పంచులు,సీనియర్ నాయకులు, యూత్ నాయకులు,మహిళ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికల్లో జాగృతి పోటీ చేయదు : కవిత క్లారిటీ



తెలంగాణ : అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో తాము పోటీ చేయబోమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వెల్లడించారు. జాగృతి ఇంకా పూర్తిస్థాయి రాజకీయ పార్టీగా మారలేదన్నారు. తెలంగాణ ఉద్యమకారుడు ముచ్చర్ల సత్యనారాయణ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కవిత మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల్లో జాగృతి పోటీకి సిద్ధం అవుతున్నట్లు ఇటీవల వార్తలు రాగా దీనిపై తాజాగా కవిత క్లారిటీ ఇచ్చారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై సత్యనారాయణ రాసిన పాటలు ఆంధ్రా పాలకులకు తూటాలై తగిలాయని చెప్పారు. 1952 ముల్కీ ఉద్యమాన్ని మొదలుకొని మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు ముచ్చర్ల సత్యనారాయణ పోరాటం చేశారన్నారు. ఆయన విగ్రహాన్ని ట్యాంక్‌బండ్ పై ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు అన్యాయం జరిగిందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. 42 శాతం రిజర్వేషన్? ఇవ్వకుండానే ఎన్నికలు పెట్టారన్నారు.

# తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం.. కాంట్రాక్ట్, ఔట్ సోరింగ్స్ ఉద్యోగులకు శుభవార్త..





హైదరాబాద్, అమృత్ తెలంగాణ: తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తద్వారా రాష్ట్రంలోని కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు శుభవార్త చెప్పింది. ఇక నుంచి ఉద్యోగుల శాలరీ కష్టాలకు సర్కారుకు చెక్ పెట్టబోతోంది. నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే జీతాలను జమ చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. అయితే, ఈ ప్రక్రియ ఏప్రిల్ నెల నుంచి ప్రారంభంకానున్నట్లు తెలుస్తోంది.

ప్రభుత్వం వద్ద ఉన్న గణాంకాల ప్రకారం.. రాష్ట్రంలో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఖ్య దాదాపు ఐదు లక్షల వరకు ఉంది. అయితే, వీరి జీతాల పంపిణీలో ఏజెన్సీలదే పైచేయిగా ఉంటూ వచ్చింది. ప్రభుత్వం నిధులను నేరుగా ఏజెన్సీల ఖాతాల్లో వేయడంతో వారు ఉద్యోగులకు ఇచ్చే వేతనాల్లో భారీగా కోతలు విధిస్తున్నట్లుగా తేలింది. లేని ఉద్యోగుల పేరిట జీతాలు తీసుకుంటున్నట్లు వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వం నుంచి పీఎఫ్, ఈఎస? వంటి ప్రయోజనాలకోసం నిధులు విడుదలైనప్పటికీ.. చాలా ఏజెన్సీలు వాటిని ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయకుండా పక్కదారి పట్టిస్తున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. దీని వల్ల ప్రభుత్వ ఆదాయం దుర్వినియోగం అవుతుందని భావించిన అధికారులు.. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల బ్యాంకు ఖాతాల్లోనే నేరుగా జమ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.


వినిమం స్కేల్ పొందుతున్న ఉద్యోగులందరికీ ఐఎఫంఎస్ పోర్టల్ లేదా ప్రత్యేక పోర్టల్ ద్వారానే చెల్లింపులు జరగనున్నాయి. దీంతో ప్రతినెలా వీరికి క్రమం తప్పకుండా జీతాలు అందే అవకాశం కలుగుతుందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ విధానంలో భాగంగా శాఖల వారిగా ప్రతి ఉద్యోగి పూర్తి సమాచారాన్ని ప్రభుత్వం సేకరించి కంప్యూటరీకరిస్తోంది. పేరు, ఆధార్ నెంబర్, మొబైల్ నంబర్, బ్యాంకు ఖాతా వివరాలను ఒకే గొడుకు కిందికి తెలుస్తోంది.

ఏప్రిల్ నుంచి నేరుగా కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల బ్యాంకు ఖాతాల్లోనే జీతాలను ప్రభుత్వం జమ చేయనుంది. ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులకు ఐఎఫ?ంఎస్ (ఇంటిగ్రేటెడ్ ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ సిస్టమ్) విధానంలో జీతాలను సర్కారు చెల్లిస్తోంది. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సైతం ఇదే పద్ధతిలో మధ్య వర్తులు, ప్రైవేట్ ఏజెన్సీల ప్రమేయం లేకుండా అత్యంత పారదర్శకంగా జీతాలు చెల్లించాలని ఆర్థిక శాఖ నిర్ణయం తీసుకుంది. అయితే ప్రస్తుత ఐఎఫ?ంఎస్?లోనే ప్రత్యేక ఆప్షన్ ఇచ్చి వీరికి జీతాలు జమ చేయడమా.. లేదంటే వీరి కోసం ప్రత్యేక వెబ్‌పోర్టల్ రెడీ చేయడమా? అనే దానిపై ఆర్థిక శాఖ కసరత్తు చేస్తోంది.

# డబుల్ లేన్ రోడ్డు సమస్యను పరిష్కరించండి

బాల్కొండ : అమృత్ తెలంగాణ:మండల పరిధిలోని వన్నెల్ బి ఆర్ అండ్ బి రోడ్డు నుంచి బోదేపల్లికి వెళ్లే రోడ్డు సమస్యను పరిష్కరించాలని పంచాయితీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కను కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ వినతి పత్రం అందజేశారు. నియోజకవర్గంలో బుధవారం పలు అభివృద్ధి పనులను ప్రారంభించడానికి మంత్రి సీతక్క వచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ నియోజకవర్గ సమస్యలను మంత్రికి తెలిపారు. ఇందులో బోదేపల్లి గ్రామ రోడ్డు సమస్యను పరిష్కరించాలని తెలియజేస్తూ గత బిఆర?స్ ప్రభుత్వం 2023 లో ప్రారంభించి సింగిల్ లెన్ రోడ్డుకు ఇరువైపులా తవ్వి కంకర పోసి వదిలేయడం జరిగిందని,దీంతో అనేకమంది వాహనదారులకు ప్రమాదాలు సంభవించాయని తెలిపారు. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో బోదేపల్లి గ్రామ ప్రజల సమస్యను పరిష్కరించాలని కోరారు.

# సంజయ్ వచ్చాడు..జీవన్ రెడ్డి వెళ్లిపోయాడు



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: గాంధీభవన్ సాక్షిగా నిజామాబాద్ పార్లమెంటరీ స్థానం పరిధిలోని కాంగ్రెస్ నేతల ఆధిపత్యపోరు మరోమారు బట్టబయలైంది. నిజామాబాద్ పార్లమెంటర్ స్థానం పరిధిలో మున్సిపాల్టీ ఎన్నికలకు ఎలా వెళ్లాలి అభ్యర్థుల ఎంపిక ఎలా ఉండాలి అనే అంశంపై గాంధీభవన్ లో బుధవారం సమావేశం జరిగింది. ఆ సమావేశానికి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ వచ్చారు. ఆయన రాకను చూసి సమావేశం నుంచి జీవన్ రెడ్డి బయటకు వెళ్లిపోయారు. కొన్ని రోజులుగా సంజయ్, జీవన్ రెడ్డి మధ్య మాటల యుద్ధం జరుగుతున్న సంగతి తెలిసిందే. అనంతరం గాంధీభవన్‌లో జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఖరారు చేయడానికి సంజయ్ ఎవరు దశాబ్ద కాలం నుంచి కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఉన్నవాళ్లు ఏం కావాలి? అంతర్గత సమావేశంలో వేరే పార్టీ ఎమ్మెల్యే ఉంటే ఎలా చర్చించుకోగలుగుతాం? నిన్నటి వరకు ఆ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అక్రమాలపై పోరాటం చేశాననీ, ఎవరిపై కొట్లాడామో వాళ్ళని తమ పక్కన కూర్చొబెడితే గౌరవం ఏం కావాలి? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. రాజ్యాంగ ఉల్లంఘన చేసి వచ్చి తమ పక్కన కూర్చోవడాన్ని తప్పుబట్టారు. దాన్ని జీర్ణించుకోలేకనే టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్‌కు క్షమాపణ చెప్పి బయటకు వచ్చేశానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని చులకన చేస్తున్నారనీ, ఇలాంటి పరిస్థితి వస్తుందని అస్సలు అనుకోలేదని వాపోయారు. ఇది తన ఒక్కడి ఆవేదన కాదనీ, పదేండ్ల నుంచి బీఆర్ఎస్ పై పోరాటం చేసిన కార్యకర్తలు, నాయకులదని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా గెలుస్తుందని నొక్కి చెప్పారు. రాజకీయ జీవితంలో ఎన్నో కష్టాలు భరించాననీ, నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ తనకు ఎంతో విలువ ఇచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని వీడబోనని స్పష్టం చేశారు. మీటింగ్‌కు నిరసనగా బయటకు మాత్రమే వచ్చానని తెలిపారు. పార్టీ విధానానికి, రాహుల్ గాంధీ, ఖర్గే, సోనియా గాంధీ విధానానికి వ్యతిరేకంగా సమావేశం జరుగుతున్నదని చెప్పారు. సమావేశాన్ని బహిష్కరించి ఊహించని రీతిలో జీవన్ రెడ్డి బయటకు వెళ్లిపోవడంతో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ కూడా గాంధీభవన్ నుంచి వెళ్లిపోయారు. జీవన్ రెడ్డి ఏం మాట్లాడారో తనకు తెలియదనీ, వేరే పని నిమిత్తం గాంధీభవన్‌కు వచ్చానని సంజయ్‌కుమార్ మీడియాకు వెల్లడించారు. ఇతర అంశాలపై మీడియాతో మాట్లాడటానికి నిరాకరించారు.

జీవనరెడ్డి ఆవేదనను అర్థం చేసుకున్నాం : టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్‌తమ పార్టీ నేత జీవన్‌రెడ్డి ఆవేదనను అర్థం చేసుకున్నామని టీపీసీసీ అధ్యక్షులు బి. మహేశ్‌కుమార్ గౌడ్ చెప్పారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని నేతలందర్నీ పిలిచామన్నారు. అందులో భాగంగానే జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ కూడా వచ్చారని తెలిపారు. వారిద్దరి మధ్య ఏం జరిగిందో తెల్వదనీ, రేపు పూర్తి వివరాలు తెలుసుకొని మాట్లాడుతానని చెప్పారు.

# సీఎం కప్ పోటీలు ప్రారంభం..



సారంగాపూర్ : అమృత్ తెలంగాణ: మండల కేంద్రంతో పాటు స్వర్ణ ,జామ్, చించోలి(బి)క్లస్టర్ లో క్రీడా పోటీలను మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది ఎంపీడీవో లక్ష్మీ కాంతారావు, ఎంఇఓ మహేందర్ తోపాటు ఆయా గ్రామాల సర్పంచులతో కలసి సీఎం కప్ 2026, కబడ్డీ, క్రికెట్, వాలీబాల్ ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు యూనిఫామ్, క్రికెట్ కిట్లు, వాలీబాల్స్ ను అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో క్రీడా ప్రతిభకు అపార అవకాశాలు ఉన్నాయని అన్నారు. విద్యార్థులు క్రీడలను కేవలం పోటీలుగా కాకుండా, ఆరోగ్యకరమైన జీవన విధానంగా అలవాటు చేసుకోవాలని సూచించారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, సహనం, జట్టు భావన పెంపొందుతాయని, గ్రామ పంచాయతీ తరఫున క్రీడా సౌకర్యాల మెరుగుదలకు పూర్తిస్థాయి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

విద్యతో పాటు క్రీడలు సమానంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని, క్రీడల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. క్లస్టర్ స్థాయిలో ప్రతిభ కనబర్చిన మండల జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవ్వాలని ఆకాంక్షించారు. ఆలయ గ్రామాల క్రీడాకారులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, పలువురు పాల్గొన్నారు.

# వెదురు వేలంపాట వాయిదా..



ముథోల్ :అమృత్ తెలంగాణ: మండలంలోని ముద్గల్ బ్యాంబు ఫామ్ నందు వేలంపాట కమిటీ ఆధ్వర్యంలో వెదురు కర్రల వెదురు కర్రల బహిరంగ వేలంను బుధవారం నిర్వహించారు. అయితే వేలంపాట లో నలుగురు పాటదారులు పాల్గొన్నప్పటికి అనుకున్న ధర రానందువలన కమిటీ సభ్యులు ఇట్టి వేలంపాటను వాయిదా వేయడం జరిగిందని, జిల్లా ఉద్యాన , పట్టు పరిశ్రమ శాఖ అధికారి బివి రమణ, తెలిపారు. తదుపరి వేలం పాట తేదీని కమిటీ ద్వారా నిర్ణయించి తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ వేలంపాటలో జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి బివి రమణ, ముథోల్ వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాసరాజు, ముథోల్ ఇన్చార్జి ఎంపీడీవో అశోక్ , భైంసా ఉద్యాన అధికారి షేక్ జావిద్ పాష , ముథోల్ మండల వ్యవసాయ అధికారిని రచన ముద్గల్ గ్రామ సర్పంచ్ అనురాధ , ఉప సర్పంచ్ గోపాల్ , హెచ?ఓ మోయిన్ మియా, వేలంపాట దారులు ,పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి బీఆర్ఎస్ బాకీ కార్డులు చేరవేయాలి


సదాశివపేట :అమృత్ తెలంగాణ: బీఆర్ఎస్ పార్టీ రూపొందించిన బాకీ కార్డులను విస్తృతంగా ప్రతి ఇంటికి చేరవేసి, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలకు వివరించాలని బీఆర్?ఎస్ ఎన్నికల అబ్జర్వర్, మాజీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం సదాశివపేట పట్టణంలో నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రజల కనీస అవసరాలను కూడా తీర్చలేని పరిస్థితి నెలకొందని విమర్శించారు. మహిళలకు నాలుగు నెలలుగా పెన్షన్ డబ్బులు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో పాటు ఐదు లక్షల సహాయం ఇస్తామని ఇచ్చిన హామీని కూడా మర్చిపోయారని అన్నారు. వికలాంగులకు నెలకు రూ.6,000 పెన్షన్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు అమలు చేయలేదని పేర్కొన్నారు. ఉచిత బస్సు పథకం వల్ల మహిళలు ఇబ్బందులు పడుతున్నారని, ఆటో కార్మికులు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజల మద్దతుతో బీఆర్ఎస్ ఘన విజయం సాధించి మళ్లీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు ఓట్లు అడగడానికి వస్తే, బీఆర్ఎస్ బాకీ కార్డుల ద్వారా ప్రజలకు వాస్తవాలు వివరించడం ప్రతి కార్యకర్త బాధ్యత అని సూచించారు. అలాగే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద ప్రతి ఆడబిడ్డకు ఒక తులం బంగారం అందించాలన్న హామీని తప్పకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చిల మల్లన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి పిలిగుండ్ల వీరేశం, మాజీ మున్సిపల్ చైర్మన్ శివరాజ్ పాటిల్, వైస్ చైర్మన్ చింతా గోపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోదూరి రమేష్, మాజీ అధ్యక్షులు సుధీర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# సీతకి వయసు తో వచ్చిన కష్టాలు పాపం..!



సీతారామం సినిమా తో తెలుగు లో ఒక్కసారిగా పాపులారిటీని సొంతం చేసుకున్న ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్. హిందీలో ఈమె సినిమాల్లో ఎంట్రీ ఇచ్చి చాలా కాలం అయ్యింది.. అంతకు ముందే సీరియల్స్ లో కూడా ఈ అమ్మడు చాలానే పాపులారిటీని సొంతం చేసుకుంది. కానీ ప్రస్తుతం దక్కిన స్టార్ డమ్.. సూపర్ హిట్ మాత్రం ఆమెకు ఇన్నాళ్ల సినీ కెరీర్ లో దక్కలేదనే చెప్పాలి. దుల్కర్ సల్మాన్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందిన సీతారామం సినిమాలో సీత పాత్రకు అచ్చు గుద్దినట్లుగా అద్భుతంగా సెట్ అవ్వడంతో ప్రతి ఒక్కరు కూడా ఫిదా అయ్యారు.. ఇంకా కూడా అవుతూనే ఉన్నారు. ప్రస్తుతం టాలీవుడ్ లో వరుసగా సినీ ఆఫర్లు దక్కించుకుంటున్న ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో వెల్లడించిన విషయాలు ఆసక్తికరంగా మారాయి. ఒక పాత్ర కోసం వేశ్య గృహంలో ఉండాల్సి వచ్చిందని చెప్పిన మృణాల్ ఠాకూర్ కెరీర్ ఆరంభంలో తాను ఎదుర్కొన్న సవాళ్ల గురించి పలు ఆసక్తికర విషయాలను చెప్పింది. ఇదే సమయంలో ఆమె తన వయసు గురించి కాస్త అసహనంతో మాట్లాడింది. నా వయసు ప్రస్తావన వచ్చిన ప్రతి సారి కూడా చాలా మంది పెళ్లి గురించి అడుగుతూ ఉంటారని.. ప్రేమ లో పడలేదా అంటూ ఆశ్చర్యంగా ఫేస్ పెడతారు అంటూ మృణాల్ పేర్కొంది. నా వయసు 30 ఏళ్లు అంటూ చెప్పగానే మీరు పెళ్లి చేసుకోవాల్సిన సమయం వచ్చినట్లుంది.. పెళ్లి పై మీ యొక్క అభిప్రాయం అంటూ చాలా మంది ప్రశ్నలతో ముంచెత్తుతున్నారు. ఎన్నో సార్లు సమాధానం చెప్పినా కూడా ప్రేమ గురించి నన్ను ఎప్పుడూ ఎవరో ఒకరు ప్రశ్నిస్తూనే ఉన్నారు. ప్రేమ గురించి నాకంటూ ఒక అవగాహన ఉందని మృణాల్ పేర్కొంది.

# వెబ్ సిరీస్ లో ఊర్మిళ దుమారం తప్పదా?



బాలీవుడ్ బ్యూటీ ఊర్మిళ మండోత్కర్ నాలుగేళ్లగా సినిమాలకు దూరంగా ఉంటోన్న సంగతి తెలిసిందే. అవకాశాలు రాక...సరైసనన పాత్రలు దొరకక గ్యాప్ ఇచ్చిందా? అన్నది క్లారిటీ లేదు గానీ..ఊర్మిళ తెరపై ఎప్పుడు కనిపించినా ఓ సంచలనమే అన్నది వాస్తవం. యాభైకి చేరువలోనూ ఊర్మిళ ధగధగల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వెండి తెరపై మెరిసిన అమ్మడు బుల్లి తెరపైనా తనదైన మార్క్ వేసింది. పలు రియాల్టీ షోలను హెూస్ట్ చేసి ఐడెంటీ వేసింది. ప్రస్తుతం డిడ్ సూపర్ మామ్స్ సీజన్ -3రని హెూస్ట చేస్తోంది. తాజాగా ఊర్మిళ వెబ్ సిరీస్ లకు సై అనేసింది. 'తివారీ' అనే వెబ్ సిరీస్ కి కమిట్ అయినట్లు తెలుస్తోంది. ఇందులో ఆమె ద్విపాత్రాభినయం చేస్తుంది. తల్లి -కుమార్తె నేపథ్యంలో సాగే స్టోరీ కావడంతో ఆ రెండు పాత్రలు కూడా ఆమె పోషిస్తుందిట. పాత్రలకు సంబంధించి ప్రత్యేకంగా శిక్షణ కూడా తీసుకుంటుందిట. గత ఆరు నెలలుగా అదే పనిలో బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఈ పాత్రల గురించి స్పందించింది. ' నాలోని నటికి తివారీ సవాల్ విసురుతుంది. ఇందులో అనుబంధాలే కాదు.. ఊహించని మలుపు యాక్షన్ సన్నివేశాలు..రొమాంటిక్ సీన్లు ఉంటాయని' రివీల్ చేసింది. మొత్తానికి ఊర్మిళ సెకెండ్ ఇన్నింగ్స్ లోనూ గట్టిగానే ఊపేటట్లు కనిపిస్తుంది. స్టార్ హీరోయిన్ గా కొనసాగినంత కాలం బాలీవుడ్ ని ఓ ఊపు ఊపేసింది. ఆ తర్వాత ఒక్కసారిగా చల్లబడింది. కొంత కాలంగా సరైన అవకాశాలు రావడం లేదు. ఈ క్రమంలో కొంత గ్యాప్ వచ్చింది. మళ్లీ ఇప్పుడు ఓటీటీని షేక్ చేయడానికి రెడీ అవుతోంది. ప్రస్తుతం వెబ్ సిరీస్ ల్లోకి స్టార్ హీరోయిన్లు సైతం ఎంట్రీ ఇస్తున్నారు. ఈక్రమంలో అక్కడా పోటీ వాతావరణం కనిపిస్తుంది. ఒకరికొకరు పోటీ పడుతూ సత్తా చాటుతున్నారు. వెండి తెరను మించి ఓటీటీ బోల్డ్ కంటెంట్ లో విచ్చలవిడిగా నటించడానికి ఎలాంటి అడ్డంకులు పెట్టడం లేదు. ఛాన్స్ ఇవ్వాలే గానీ.. దర్శకుడి సృతజాన్మతకని మించి పెర్ఫార్మెన్స్ ఇస్తున్నారు. మరి ఆ రకంగా ఊర్మిళ కూడా రేసులో నిలుస్తుందా? అన్నది చూడాలి. ఊర్మిళ తెలుగులోనూ అంతే ఫేమస్. ఆమె 'అంతం'..'గాయం'..'అనగనగా ఒక రోజు' లాంటి తెలుగు చిత్రాల్లో నటించిన సంగతి తెలిసిందే.

# మంచి ఆఫర్లు రాబడుతున్న 'బాయ్ ఫ్రెండ్ ఫర్ హైర్'



'బాయ్ ఫ్రెండ్ ఫర్ హైర్' సినిమా అక్టోబర్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల తేదీ దగ్గర పడుతుండడంతో మేకర్స్ ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నారు. ఇప్పటివరకు ఈ చిత్రం నుంచి వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ సోషల్ మీడియా సర్కిల్స్ లో మంచి సంచలనం సృష్టించింది. చిత్రాన్ని ఎక్కువ మంది ప్రేక్షకులను చేరుకోవడానికి మేకర్స్ తమ ప్రయత్నాలను రెట్టింపు చేస్తున్నారు. ఇంతకుముందు విడుదల చేసిన క్రేజీ ట్రైలర్ మరియు ప్రమోషనల్ సాంగ్ సినిమాపై భారీ హైప్ క్రియేట్ చేశాయి. ఇది బయ్యర్ల నుండి మంచి ఆఫర్లు రావడానికి దోహదపడినట్లు సమాచారం. 'బాయ్ ఫ్రెండ్ ఫర్ హైర్' చుట్టూ నెలకొన్న హైప్ దృష్ట్యా ఈ సినిమా ఆంధ్ర నైజాం మరియు సీడెడ్ ఏరియాలకు బయ్యర్లు సుమారు 3 కోట్ల కోట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. యునిక్ కాన్సెప్ట్.. ప్రత్యేకమైన కథనం ప్రేక్షకులకు విభిన్నమైన అనుభూతిని ఇస్తుందని సినీ వర్గాలు తెలిపాయి. ముఖ్యంగా సినిమా ప్రీ క్లైమాక్స్ పార్ట్ ఎప్పుడూ చూడని ఎమోషన్స్ తో ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉందని అంటున్నారు. అలాగే సంగీతం సినిమాటోగ్రఫీ మరియు క్రిస్పీ ఎడిటింగ్ ప్రేక్షకులను కట్టిపడేస్తాయని పేర్కొంటున్నారు. దీన్ని బట్టి చూస్తే 'బాయ్ ఫ్రెండ్ ఫర్ హైర్' సినిమా మంచి బిజినెస్ డీల్ తో ముగించే అవకాశం ఉందని అనుకోవచ్చు. సంతోష్ కంభంపాటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ లో విశ్వంత్ - మాళవిక సతీషన్ హీరోహీరోయిన్లుగా నటించారు. ఫైమ్ షో ఎంటర్టైన్మెంట్స్ మరియు స్వస్తిక సినిమా బ్యానర్స్ పై నిరంజన్ రెడ్డి - వేణు మాధవ్ పెద్ది సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు.






ఈశాన్యామహేశ్వరి హాట్ ఇన్ రెడ్

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com